క్లుప్తంగా

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

అల్లాదుర్గం(మెదక్): అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. ఆదివారం అల్లాదుర్గంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సామాజిక హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాశం, దళిత సంఘం నాయకులు రాజేశ్, బలరాం, ప్రభు, దేవరాజ్, మల్లేశం, సంగమేశ్వర్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల చలో బస్తీ



ప్రజలతో మాట్లాడుతున్న నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందంపేటలో బీజేపీ ఆధ్వర్యంలో చలో బస్తీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాజు, నాయకులు దశరథం, నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటారు అందజేత



మోటారు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): మండలంలోని సోమ్లాతండా గిరిజనులకు తన సొంత డబ్బులతో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి బోరు మోటారును అందజేశారు. తండాలో తాగునీటి సమస్య ఉందని గిరిజనులు ఇటీవల ఆయనకు విన్నవించారు. దీంతో ఆయన స్పందించి బోరు మోటరును ఆదివారం అందజేశారు. దీంతో తండావాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు నవీన్, మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

చేగుంట(తూప్రాన్): మండల పరిధిలోని వడియారంతో పాటు అనంతసాగర్ గ్రామాల్లో ఆదివారం సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చేగుంట సహకార సంఘం చైర్మన్ బాగులు మాట్లాడుతూ ప్రతియేటా కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. రైతులకు ఏ ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాములు, డైరెక్టర్లు రఘు, సత్యనారాయణ, మోహన్, రాజయ్య, సిబ్బంది లక్ష్మణ్, విష్ణు రైతులు పాల్గొన్నారు.

సీఐటీయూ బైక్ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

వెల్దుర్తి(తూప్రాన్): భారత రాజ్యాంగ సృష్టికర్త డా.బీఆర్ అంబేడ్కర్ జయంతిని సోమవారం ఘనంగా జరపాలని సీఐటీయూ మండల కార్యదర్శి గౌరి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం వెల్దుర్తిలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ఆయన సేవలను స్మరించుకుంటూ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలన్నారు.

బీజేపీ నాయకుల స్వచ్ఛ్ భారత్

మనోహరాబాద్(తూప్రాన్): అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలలో బీజేపీ నాయకులు ఆదివారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహాలను నీటితో కడిగి, పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌గౌడ్, మల్లేష్, మహేష్, నరేందర్‌చారి, గోపాల్ పాల్గొన్నారు.

సొంతింటి కోసం నిరీక్షణ!

శిథిలమైన ఇళ్లలోనే నివాసం
- ఇబ్బందులు పడుతున్న జనం
- ఇందిరమ్మ ఇంటి కోసం ఎదురుచూపులు



పూరి గుడిసెలో నివాసం ఉంటున్న కుటుంబం

రేగోడ్(మెదక్): పేద ప్రజల సొంతింటి కల కలగానే మిగిలిపోతోంది. గత ప్రభుత్వంలో ఇండ్లు మంజూరు కాని వారు వారు ఇందిరమ్మ ఇంటి కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. రేగోడ్ మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకున్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయలేదు. గత పదేళ్లుగా కుటుంబాలు, జనాబా పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

పైలట్ ప్రాజెక్టుగా 'గజ్వాడ'

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేయడంతో లబ్ధిదారుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. అయితే మండలంలోని గజ్వాడ గ్రామాన్ని మాత్రమే పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో ఆ గ్రామంలో మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. మిగితా గ్రామాల్లో ఇండ్లు మంజూరు కాలేదు. దీంతో ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇళ్లు మంజూరు అయితే నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్తున్నారు. రేగోడ్‌లో చాలా మంది పేద ప్రజలకు ఇండ్లు లేకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నారు. ఇంకా పూరి గుడిసెల్లో కొందరు ఉంటే.. శిథిలమైన ఇండ్లలో మరి కొందరు భయం భయంగా కాలం వెల్లదీస్తున్నారు. కొందరు ఉపాధి కోసం ఇతర పట్టణాలకు వలస వెళ్లారు. సొంతింటి కల నెరవేరితే కన్న ఊరిలోనే ఏదైనా పని చేసుకుంటూ బతుకుతామని చెబుతున్నారు. కాగా గజ్వాడ గ్రామంలో 144 ఇండ్లు మంజూరు అయ్యాయి. ఇందులో సుమారు 10 లబ్ధిదారులు ఇండ్లను నిర్మించుకుంటున్నారు. త్వరలో తమ సొంతింటి కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కొడుకు దగ్గర ఉంటున్న



పని చేయనికి చేతకావడం లేదు. ఉన్న ఇల్లు కూలిపోయింది. దీంతో కొడుకు దగ్గరికి వెళ్లి ఉంటున్న. ఇప్పటికైనా ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలి.

– యమునమ్మ, రేగోడ్

అర్హులందరికీ కేటాయిస్తాం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో అర్హులందరికీ ఇండ్లు మంజూరు అవుతాయి. ఇల్లు నిర్మించిన వారందరికీ బిల్లులు చెల్లిస్తాం. ఎక్కడా అవకతవకలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

– విద్యాసాగర్, హౌసింగ్ ఏఈ

రోడ్లపై ధాన్యం.. తీస్తోంది ప్రాణం



రోడ్డుపై ధాన్యం ఆరబెట్టొద్దని రైతుకు సూచిస్తున్న ఎస్‌ఐ

కొల్చారం(నర్సాపూర్): రహదారులపైన ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణం కావద్దని ఎస్‌ఐ మహమ్మద్ గౌస్ రైతులకు సూచించారు. ఆదివారం మండలంలోని రంగంపేట గ్రామ శివారు మెదక్–జోగిపేట ప్రధాన రహదారిపై వరిధాన్యం ఆరబోసిన రైతులకు అవగాహన కల్పించారు. ధాన్యాన్ని రహదారిపై ఆరబోయడం వల్ల వాహనదారులు ఇబ్బందులకు గురి కావడం ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. రాత్రి రోడ్లపైనే పెద్ద ఎత్తున ధాన్యం కుప్పలు ఉంచడమే కాకుండా, చుట్టూ బండరాలను పెట్టడంతో కనిపించని వాహనదారులు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు చాలా జరుగుతున్నాయని చెప్పారు. రైతులు సహకరించి సమీప పొలాల్లో కల్లాలను ఏర్పాటు చేసుకొని ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం



క్రీడాపోటీల్లో గెలుపొందిన బహుమతులతో ఉపాధ్యాయులు

నర్సాపూర్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తోందని శివ్వంపేట ఎంఈఓ బుచ్చానాయక్ అన్నారు. యూటీఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక ఎంఆర్‌సీ భవనం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తులో సైతం సమస్యల పరిష్కారం కోసం మరిన్ని పోరాటాలు చేయాలని సూచించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పద్మారావు, శ్రీనివాస్‌రావులు మాట్లాడుతూ.. తమది అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో పని చేస్తున్న సంఘమని చెప్పారు. హక్కులు, బాధ్యతలు, ఉద్యమ నేత్రాలుగా, ప్రాంతాలు, యాజమాన్యాలు, క్యాడర్లు, మతాలు, కులాల అంతరాలను అధిగమించి పని చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా తమ సంఘం పనిచేస్తుందని వివరించారు. యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్ స్థాయిలో రెండు రోజులుగా ఉపాధ్యాయులకు పలు క్రీడాపోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. అనంతరం యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో యూనియన్ నాయకులు రవి, గంగాధర్, నాగుల్‌మీరా, రమేష్, రాజు, కనకరాజు, చక్కునాయక్, రమేష్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

వైభవం రథోత్సవం..

తూప్రాన్: పట్టణంలో సీతారాముల రథోత్సవం ఆదివారం తెల్లవారు జామున కనుల పండువగా నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ జ్యోతికృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని విశేషంగా అలంకరించిన రథంపై ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. రథంపై నుంచి ప్రసాద వితరణ చేశారు. వేడుకలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం



పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నార్సింగి మండల కేంద్రంలో..

చేగుంట(తూప్రాన్): రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా జై బాపు, జై సంవిధాన్ యాత్ర నిర్వహిస్తున్నామని మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి అన్నారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గొల్లపల్లి రాంపూర్, కరీంనగర్, సోమ్లాతండాల్లో యాత్ర చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్, శ్రీనివాస్, స్టాలిన్, ఫకీర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకే కాంగ్రెస్ పోరాటం

చిన్నశంకరంపేట(మెదక్): రాజ్యాంగ పరిరక్షణ కోసమే కాంగ్రెస్ పోరాడుతుందని దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం నార్సింగి మండల కేంద్రంలో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ యోజన పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా రాజ్యంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజ్యంగాన్ని మార్చేందుకు కొందరు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యక్రమ ఇన్‌చార్జి రాజాగౌడ్, నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, రాజేందర్ రెడ్డి, రాజేష్, సంపత్‌రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, కేశవులు, లక్ష్మీనర్సింహులు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నేడు పాదయాత్ర

శివ్వంపేట(నర్సాపూర్): జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌లో భాగంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సీనియర్ నాయకులు మాధవరెడ్డి, నవీన్‌గుప్తాలు అన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలంలోని చిన్నగొట్టిముక్ల చౌరస్తా నుంచి గోమారం వరకు పాదయాత్ర సాగుతోందని చెప్పారు. కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసినిరెడ్డి హాజరు అవుతున్నట్లు చెప్పారు. మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి రావాలని కోరారు.

అంబేడ్కర్ విగ్రహం వద్ద దీపాల వెలిగింపు

నర్సాపూర్: బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం రాత్రి స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు దీపాలు వెలిగించారు. పార్టీ ఆదేశం మేరకు అంబేడ్కర్ విగ్రహాల వద్ద శుభ్రం చేయడం, దీపాలు వెలిగించే కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

నల్లపోచమ్మదేవికి ప్రత్యేక పూజలు



నల్లపోచమ్మదేవికి పూజల చేస్తున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి గ్రామ సమీపంలోని నల్లపోచమ్మదేవి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం దేవాదాయశాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్స్‌పెక్టర్, ఆలయ ఇన్‌చార్జి ఈఓ రంగారావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివ్వప్ప, రాజేష్, విఘ్నేష్ శ్రీనల్లపోచమ్మదేవికి పంచామృతాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు బోనాలు సమర్పించి ఒడిబియ్యం పోసి కుంకుమార్చన చేశారు. పలువురు భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించి వాహనాలకు పూజలు చేయించారు. ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఆలయ సిబ్బంది భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

గ్రామీణ యువతకు ప్రోత్సాహం

సిద్దిపేటజోన్: గ్రామీణ యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని బీజేఆర్ సంక్షేమ సంఘం ప్రతినిధి పెరక బాబు చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో పట్టణ, వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

చాముండేశ్వరీ సన్నిధిలో భక్తులు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరీ అమ్మవారిని ఆదివారం భక్తులు దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ.. కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. భక్తులు అమ్మవారికి ప్రదక్షిణలు, ఓడిబియ్యంతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు.

సన్న బువ్వ సంబురం



లక్ష్మిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిరుదొడ్డి(దుబ్బాక): తెల్లరేషన్ కార్డు దారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం నిరుపేదల్లో ఆనందాన్ని నింపుతోంది. వారాంతపు సంతలో చేపలను విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారి లక్ష్మి రేషన్ దుకాణంలో పంపిణీ చేసిన 24 కిలోల సన్న బియ్యంతో ఆదివారం సుమారు వంద మందికి పైగా స్థానికులు, నాయకులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసింది. భోజనాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు లక్ష్మిని పట్టు చీరతో సత్కరించారు. సన్న బియ్యంతో స్వచ్ఛందంగా భోజనాలు ఏర్పాటు చేయడంతో లక్ష్మిని పలువురు అభినందించారు.

భక్తి శ్రద్ధలతో బోనాల ఊరేగింపు



బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని బండపోసాన్‌పల్లిలోని భూలక్ష్మీసహిత దుర్గాదేవి ఆలయ 13వ వార్షికోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు దుర్గమ్మకు బోనాలు ఊరేగింపు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకొన్నారు. పాడి పంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలోని మహర్షి దయానంద గురుకులంలో 2000–01 సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా గురుకులం వ్యవస్థాపకులు పండిత్ కేశవ్ నారాయణ, కరస్పాండెంట్ జయశ్రీ, ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించి గత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, వేణుగోపాల్, రాజారాం, నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాలలో 27 ఏళ్ల క్రితం పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 1997– 98 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు కలుసుకొని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషించారు. ప్రస్తుతం ఎంచుకున్న రంగాల్లో ముందుకు సాగడం ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు.

విద్యార్థి హక్కుల కోసం ఉద్యమించిన జార్జిరెడ్డి

గజ్వేల్‌రూరల్: విద్యార్థి హక్కుల కోసం ఉద్యమించిన నాయకుడు జార్జిరెడ్డి అని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. బాలుర హబ్‌లోగల వసతి గృహంలో ఆదివారం జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో కొనసాగిన ఆదిపత్య భావజాలానికి వ్యతిరేకంగా, అట్టడుగు వర్గాల విద్యార్థుల హక్కుల కోసం జార్జిరెడ్డి ఉద్యమించాడన్నారు. ఓయూలో ప్రజాస్వామ్య వాతావరణం నెలకొల్పి విద్యార్థి సంఘం ఎన్నికల్లో జెండాను ఎగురవేశాడని గుర్తు చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మహేందర్, గణేశ్ పాల్గొన్నారు.